తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
14 జూలై 2026
పేజీలు : 8
Follow :



## వానకాలంలో ఎండాకాలం..!

○ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న జనం
○వానల జాడ లేక రైతుల్లో పెరుగుతున్న ఆందోళన
○ఎండలకు వాడిపోతున్న పంటలు..
○వర్షాల కోసం ఎదురు చూపులు

**సదాశివనగర్, జూలై13 (జనంసాక్షి):**
ప్రస్తుతం వానకాలంలో ఎండాకాలాన్ని తలపిస్తున్న వాతావరణం జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఆషాఢ మాసం నడుస్తున్నప్పటికీ వానలు కురవాల్సిన సమయంలో మండిపోతున్న ఎండలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. గత కొన్ని రోజులుగా మండల వ్యాప్తంగా ఎండ తీవ్రతతో పాటు ఉక్కపోత పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం నుంచే సూర్యుడు తన ప్రతాపం చూపుతుండగా, మధ్యాహ్నం వేళల్లో రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. వానకాలంలో కురవాల్సిన వర్షాలు లేకపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఇప్పటికే విత్తనాలు వేసిన పంటలు తేమ లేక ఎండిపోతుండగా, మరికొందరు రైతులు వర్షాల కోసం ఎదురుచూస్తూ సాగును వాయిదా వేస్తున్నారు. చెరువులు, కుంటల్లో నీటి మట్టం తగ్గిపోవడంతో పశువులకు తాగునీటి సమస్య కూడా తలెత్తుతోంది.ఎండ తీవ్రత కారణంగా చిన్నారులు, వృద్ధులు, కూలీలు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర పనులు మినహా ప్రజలు బయటకు రావడానికి వెనుకాడుతున్నారు. వాతావరణంలో తేమ ఉన్నప్పటికీ వర్షం కురవకపోవడంతో ఉక్కపోత మరింత పెరిగిందని ప్రజలు చెబుతున్నారు. రైతులు, ప్రజలు వరుణదేవుడు కరుణించి త్వరగా విస్తారంగా వర్షాలు కురవాలని కోరుతున్నారు. వానలు ఆలస్యమైతే వ్యవసాయంతో పాటు తాగునీటి సమస్యలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కేంద్ర బొగ్గు.. గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి
## రామగుండం పర్యటనకు స్వాగతం

**బిజెపి రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య..**



**గోదావరిఖని,జనంసాక్షి :** కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సింగరేణి భరోసా యాత్రలో భాగంగా ఈనెల 14న (మంగళవారం) రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖనికి విచ్చేస్తున్న సందర్భంగా ఆయనకు హృదయపూర్వక స్వాగతం తెలుపుతున్నాము.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, సింగరేణి కార్మికులు, యువత, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి, కేంద్ర బొగ్గు అండ్ గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రత్యేక చొరవతో తెలంగాణకు కొంగుబంగారమైన సింగరేణి సంస్థను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడంతో పాటు, దానిపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది కార్మికులు, వారి కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్‌ను ఎలాంటి వేలం (యాక్షన్) నిర్వహించకుండా నేరుగా సింగరేణికి కేటాయించడం హర్షణీయమైన నిర్ణయమని ఆమె కొనియాడారు.గత కాంగ్రెస్ హయాంలో జరిగిన బొగ్గు బ్లాకుల కేటాయింపుల వివాదాల అనంతరం, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం దేశవ్యాప్తంగా బొగ్గు బ్లాకుల కేటాయింపులు ప్రధానంగా వేలం ద్వారానే జరుగుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణపై ఉన్న ప్రత్యేక దృష్టితో, సింగరేణి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని దాదాపు 11 సంవత్సరాల తర్వాత ఎలాంటి వేలం లేకుండా నేరుగా కేటాయించిన దేశంలోని ఏకైక బొగ్గు బ్లాక్ "తాడిచర్ల-2" కావడం విశేషమని ఆమె పేర్కొన్నారు.దాదాపు 20 సంవత్సరాలుగా సింగరేణి కార్మికులు, ప్రజాప్రతినిధులు కోరుతున్న ఈ బ్లాక్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సింగరేణి సంస్థకు కేటాయించడం వల్ల రాబోయే 50?60 సంవత్సరాల పాటు బొగ్గు ఉత్పత్తికి భరోసా లభించడంతో పాటు, సింగరేణి సంస్థ మరింత బలోపేతం కావడానికి, తెలంగాణ పారిశ్రామికాభివృద్ధికి, లక్షలాది కార్మిక కుటుంబాల భవిష్యత్తుకు ఇది ఎంతో కీలకమైన నిర్ణయంగా నిలుస్తుందనీ లావణ్య తెలిపారు.మరోసారి, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి రామగుండం నియోజకవర్గ ప్రజల తరఫున ఘన స్వాగతం పలుకుతూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అందరికీ విజ్ఞప్తి చేశారు.



## ఎంపీ వి పనులు తక్కువ మాటలు ఎక్కువ

**జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో జూలై 13 (జనంసాక్షి)**
నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పనులు తక్కువ, మాటలు ఎక్కువగా మాట్లాడుతున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ విమర్శించారు. కేంద్రీయ విద్యాలయం భూమిపూజ అనంతరం ఎంపీ చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని, ఇకపై ఇష్టారీతిన మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు. జగిత్యాల అభివృద్ధికి కేంద్రీయ విద్యాలయం, గురుకుల పాఠశాలలు, మహిళా డిగ్రీ కళాశాల, మెడికల్, నర్సింగ్ కళాశాలలు తదితర విద్యాసంస్థలను తీసుకొచ్చామని తెలిపారు. ప్రజల మద్దతుతో అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని, కేంద్రీయ విద్యాలయం కోసం భూమి కేటాయింపులో కాంగ్రెస్ ప్రభుత్వ పాత్ర కీలకమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,బండ శంకర్,కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ అడువల లక్ష్మణ్ ,బాలే శంకర్,క్యాదసు నాగయ్యా, ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్ ,కౌన్సిలర్ లు కమాల్, ప్రశాంత్ రావు, చీటి లక్ష్మీ నారాయణ,అహమ్మద్ అరుముల్ల పవన్ సలావుద్దీన్ మున్నా దయల శరత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 114 దరఖాస్తులు స్వీకరణ

**అర్జీలను సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి ప్రతినిధి జులై13 (జనంసాక్షి)**
ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన 114 దరఖాస్తులను స్వీకరించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులను కలెక్టర్ స్వయంగా వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం పెండింగ్ దరఖాస్తుల పై ఆరా తీశారు. తహసీల్దార్ లు, ఆయా శాఖల అధికారులు ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులతో పాటు, ఆయా సంక్షేమ, అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని, ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండరాదని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, ఔఎ గిరి, పీడీసీ రవితేజ, ఆఖీా పాండు, జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించండి : కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ బ్యూరో, జూలై 13 (జనంసాక్షి) :**
ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్ఓ స్వామి, ఆర్డీవో షర్మిల, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 170 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 59, కరీంనగర్ నగరపాలికకు 50 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.

**రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు వేగవంతం చేయండి**

రాష్ట్ర గవర్నర్, సీఎస్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నందున రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సభ్యత్వ నమోదులో ఇప్పటికే రాష్ట్రంలోనే జిల్లా ముందు వరుసలో ఉందని ఉద్యోగులు స్వచ్ఛందంగా సభ్యత్వం స్వీకరించాలని కోరారు. లక్ష్యం చేరుకున్న పలు శాఖల ఉన్నతా ధికారులను భినందించారు. లక్ష్యం చేరుకోవాల్సిన మిగతా శాఖల అధికారు



లకు పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి ఇసుక కొరత రాకుండా చూడాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ.. ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేసేందుకు ఉన్నత అధికారులు నెలలో చేపట్టే క్షేత్రస్థాయి పర్యటనల వివరాలను సమర్పించాలని ఆయా శాఖల ఉన్నతాధికారులను ఆదేశించారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోనేందుకు రైతులకు అవగాహన కల్పించి ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా నెలకొన్న పారిశుధ్యం, కల్వర్టులు, రోడ్ల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా, జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకొస్తే అవసరమైన నిధులు మంజూరు చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయా మండలాల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ సంస్థలు ప్రభుత్వ స్థలాలను వాడుకుంటే సహించేది లేదు జిల్లా కలెక్టర్

## కలెక్టర్ ఆశిస్ సాంగ్వాన్ స్పష్టం

◆డీపీఓ,డీఈఓ లపై తీవ్ర అసహనం! ◆ప్రజావాణి ఫిర్యాదుపై15 రోజులు కావస్తున్నా చర్యలు తీసుకోకపోవడంపై కలెక్టర్ సీరియస్

◆ నిర్లక్ష్యం వహించిన జిల్లా పంచాయతీ అధికారికి,జిల్లా విద్యాశాఖాధికారిని వివరణ కోరిన జిల్లా పాలనాధికారి


◆ శ్రీ చైతన్య పాఠశాల అక్రమాలపై విచారణ చేపట్టాలని ఉన్నతాధికారులకు ఆదేశం

◆పన్నులు వసూలు చేసి గ్రామాభివృద్ధికి ఖర్చు చేయాలని బత్తుల భిక్షపతి డిమాండ్









**భిక్కనూరు జూలై 13 (జనంసాక్షి):**
భిక్కనూరు మండల కేంద్రంలో గల శ్రీ చైతన్య విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థులకు ప్రభుత్వ స్థలం మార్కెట్ యార్డ్ ను, ప్రతిరోజు ప్రార్థనకు,విద్యార్థులకు ఆటస్థలంగా,బస్సు పార్కింగ్, విద్యార్థులకు సైకిల్ పార్కింగ్ ఈ విధంగా ప్రతిరోజు గత సుమారు 20 సంవత్సరాల నుంచి వాడుకొని ఇప్పటివరకు గ్రామపంచాయతీకి ఒక్క రూపాయి కూడా కట్టకపోవడం వ్యవహారంపై జిల్లా అత్యున్నత పరిపాలనాధికారి (కలెక్టర్) తీవ్రంగా స్పందించారు.ప్రైవేట్ కార్పొరేట్ విద్యసంస్థలు ప్రభుత్వ స్థలాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వాడుకోవడానికి వీల్లేదని,అలాంటి చర్యలను ఏమాత్రం సహించేది లేదని కలెక్టర్ గారు ఖచ్చితమైన ప్రకటన చేశారు. ప్రజావాణిలో సాక్ష్యాధారాలతో ఫిర్యాదు సమర్పించి 15 రోజులు కావస్తున్నా క్రింది స్థాయి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈనిర్లక్ష్య వైఖరిపై జిల్లా పంచాయతీ అధికారిని,జిల్లా విద్యాశాఖాధికారులను కలెక్టర్ గారు వివరణ కోరారు. ఈమొత్తం ఉదంతంపై వీలైనంత త్వరగా సమగ్ర విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలని, అక్రమాలకు పాల్పడినట్టు తెలితే విద్యాసంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడంతో జిల్లా యంత్రాంగంలో ఒక్కసారిగా చలనం మొదలైంది.



**నిర్లక్ష్యం వహించిన జిల్లా అధికారులపై కలెక్టర్ క్లాస్!**
భిక్కనూరు పట్టణ కేంద్రంలోని విలువైన గ్రామ పంచాయతీ మార్కెట్ స్థలాన్ని గత 20 సంవత్సరాలుగా ఎటువంటి లీజు ఒప్పందం లేకుండా శ్రీచైతన్య పాఠశాల యాజమాన్యం స్కూల్ అవసరాలకు ఉపయోగించిన సాక్ష్యాలు ఉన్నా అధికారులు నాన్చడంపై కలెక్టర్ గారు ఆగ్రహం వ్యక్తం చేశారు.500 మంది విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు లేకుండా బాలల హక్కులను కాలరాస్తున్నా, విద్యాహక్కు చట్టం ఆర్.టి.ఈ ప్రకారం సొంత ఆటస్థలం, క్వాలిఫైడ్ టీచర్లు లేకుండా విద్యాబోధన సాగిస్తున్నా డీ.పీ.ఓ మరియు డీ.ఈ.ఓ కార్యాలయాలు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించాయని ప్రశ్నించారు. ప్రజావాణి ఫిర్యాదును పక్కన పెట్టడం వెనుక ఉన్న నిర్లక్ష్యంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన కలెక్టర్ గారు,తక్షణమే విచారణ ప్రక్రియను ముగించాలని ఆదేశించారు.

**ఉన్నత స్థాయి విచారణతోనే న్యాయం ? బత్తుల భిక్షపతి**
స్థానిక అధికారులు ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లకు లొంగి ఫైళ్లను పక్కన పెట్టడం వల్లే ఈ15 రోజుల కాలయాపన జరిగిందని,సామాజిక కార్యకర్త బత్తుల భిక్షపతి ఆరోపించారు. కలెక్టర్ స్పందించి అధికారులను వివరణ కోరడం శుభపరిణామమని అన్నారు,ఈవిచారణను మరింత పారదర్శకంగా జరపడానికి జిల్లా స్థాయి ఉన్నత అధికారుల చేత విచారణ జరిపించాలని తనవినతి పత్రంలో కోరారు. సదరు ప్రవేట్ విద్యాసంస్థ నుండి కట్టని లక్షలాది రూపాయల పన్నులను తక్షణమే రొక్కం రూపంలో వసూలు చేసి,ఆనిధులను పూర్తిస్థాయిలో భిక్కనూరు గ్రామాభివృద్ధికి,మౌలిక వసతుల కల్పనకు ఖర్చు చేయాలని ఆయన జిల్లా పాలనాధికారిని అభ్యర్థించారు.

**రైతుల టైబజార్ పన్నుల బంద్ కు హెచ్చరిక సిద్ధం**
ఒకవేళ జిల్లా కలెక్టర్ తాజా ఆదేశాల తర్వాత కూడా విద్యాశాఖ,పంచాయతీ రాజ్ అధికారులు లాలూచీపడి శ్రీచైతన్య విద్యాసంస్థపై కఠిన చర్యలు తీసుకోకపోతే, భిక్కనూరు లోని రైతులు ఎవ్వరు కూడా పంచాయతీకి పన్నులు కట్టడానికి సిద్ధంగా లేరని రైతాంగం స్పష్టం చేసింది. సామాన్య రైతు గంపకు 20 రూపాయల చొప్పున ప్రతి సంవత్సరానికి 8 నుండి 10 లక్షల రూపాయల ఆదాయాన్ని రాబట్టే అధికారులు,కార్పొరేట్ సంస్థల లక్షల రూపాయలను వదిలేస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వీలైనంత త్వరలో విచారణ జరిగి స్కూల్ అనుమతులు రద్దవుతాయా,లేక పన్నులు కట్టి బతుకుతుందా అనేది భిక్కనూరులో ఇప్పుడు ఉత్కంఠ రేపుతోంది. ఏం జరుగుతుందో వేచి చూడాలి!

# కూనారం ఆర్ఓబీ పనులు జూలై నెలాఖరులోగా పూర్తి చేయాలి:కలెక్టర్ కోయ శ్రీహర్ష

◆ ప్రతి ఓటరు తో ఎన్యూమరేషన్ ఫారాలు నింపించి డిజిటలైజేషన్ పూర్తి చేయాలి

◆ ఫారాలు నింపడంలో ప్రజలకు పూర్తి సహకారం అందించాలి





**పెద్దపల్లి,జూలై 13(జనంసాక్షి) :**
కూనారం రైల్వే ఫ్లైఓవర్ (ఆర్ఓబీ) నిర్మాణ పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయకుండా వేగవంతంగా పూర్తి చేసి జూలై నెలాఖరులోగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం పెద్దపల్లి జిల్లాలోని కూనారం రైల్వే ఫ్లైఓవర్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్లి పరిశీలించారు.అనంతరం పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 30వ వార్డులో డీసెంట్ ఫంక్షన్ హాల్లో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ కూనారం ఆర్ఓబీ నిర్మాణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరంతరాయంగా పనులు కొనసాగాలని అన్నారు. విద్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బి శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి పనుల పురోగతిని వేగవంతం చేయాలని సూచించారు. పనుల అమలులో ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటిని క్షేత్రస్థాయిలోనే వెంటనే పరిష్కరించాలని, జూలై నెలాఖరులోగా నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.అనంతరం ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించిన కలెక్టర్, ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ను ఈ నెల 18వ తేదీలోగా పూర్తి చేయాలని అధికారులకు లక్ష్యాన్ని నిర్దేశించారు. ప్రతి ఓటరిని చైతన్యపరిచి ఎన్యూమరేషన్ ఫారాలు తప్పనిసరిగా నింపించి బీఎల్వోలకు అందజేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎన్యూమరేషన్ ఫారాలు నింపడంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అధికారులు, సిబ్బంది పూర్తి సహకారం అందించాలని తెలిపారు. ఫారాలను తిరిగి బీఎల్వోలకు సమర్పించకపోతే ఓటరు నమోదుపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున ప్రతి ఓటరు ఫారాలను తప్పనిసరిగా అందజేసి డిజిటలైజేషన్ పూర్తయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్ అండ్ బి ఈఈ భావ్‌సింగ్, ఎన్‌పీడీసీఎల్ ఎస్‌ఈ గంగాధర్,పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, కౌన్సిలర్స్, తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మణపల్లి గ్రామ సర్పంచ్ రాజా గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

**కామారెడ్డి ప్రతినిధి జూలై 13 (జనంసాక్షి)**

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని తాడ్వాయి మండలం బ్రహ్మణపల్లి గ్రామ సర్పంచ్ రాజా గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజా గౌడ్ మాట్లాడుతూ, బ్రహ్మణపల్లి గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషి చేస్తున్నారని తెలిపారు. గ్రామంలో రూ.15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి రూ.15 లక్షలు, మహిళా సంఘ భవన నిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయించారని చెప్పారు.



అలాగే అంగన్‌వాడీ భవన నిర్మాణం, అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వంటి అభివృద్ధి కార్యక్రమాలు గ్రామానికి మేలు చేశాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం, గృహ జ్యోతి వంటి సంక్షేమ పథకాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, తాడ్వాయి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంటల పై ఎల్ నినో ప్రభావం సాగులో సాగులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

## జిల్లా సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బి. సతీష్ చంద్ర



**పెద్దపల్లి,జూలై 13(జనంసాక్షి) :**

ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఎల్నినో ప్రభావం వల్ల సాధారణం కంటే వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించింది. పెద్దపల్లి జిల్లాలో సాధారణ వర్షపాతం (237.4 మి.మీ) తో పోలిస్తే, ప్రస్తుతం 13 శాతం లోటుతో (206.6 మి.మీ) వర్షపాతం నమోదైనట్లు పంటల సాగులో రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని కూనారం వ్యవసాయ పరిశోధన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బి. సతీష్ చంద్ర సోమవారం ఒక ప్రకటనలో రైతులకు సూచించారు.జిల్లాలో ఇప్పటికే 2 లక్షల ఎకరాల్లో నాట్లు పూర్తయ్యాయి. ఇంకా నాట్లు వేయని రైతులు స్వల్పకాలిక (120 రోజులు) రకాలను ఎంచుకుని, జూలై 15 లోపు నాట్లు పూర్తి చేసుకోవాలని, జూలై 15 తర్వాత నాట్లు వేసే రైతులు తెలంగాణ సోనా( ఆర్ఎన్ఆర్ ) 15048 రకాన్ని నాటుకోవాలని తెలిపారు.పత్తి రైతులు జూలై 20 లోపు విత్తన ప్రక్రియను పూర్తి చేయాలి. మట్టిలో తేమను బట్టి విత్తనం వేయాలి. పత్తిలో బోర్డర్, ఇతర పంటలను అంతర పంటలుగా సాగు చేయడం ద్వారా అదనపు ప్రయోజనం ఉంటుందని అన్నారు.మొక్కజొన్న 90-100 రోజుల స్వల్పకాలిక లేదా 100-110 రోజుల మధ్యకాలిక రకాలు అనుకూలం జూలై 16 నుండి 31 మధ్య నాట్లు పూర్తి చేయాలని ,ఇతర పంటలు తక్కువ వర్షపాతానికి అనువైన కంది, పెసర, మినుము, అలసందలు (జొన్నలు, సజ్జలు) వంటి పంటలను ఎంచు కోవాలని, స్వల్పకాలిక పంటలను సాగు చేయడం ద్వారా నీటి ఎద్దడిని తటు కోవచ్చు,ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు సరైన ప్రణాళికతో పంటలు సాగు చేసి, సాగులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు వహించాలని డాక్టర్ బి. సతీష్ చంద్ర కోరారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి:కలెక్టర్ కోయ శ్రీహర్ష

## ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్

**పెద్దపల్లి,జూలై 13(జనంసాక్షి) :**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి తో కలిసి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.అంతర్గం మండలం గోలివాడ గ్రామానికి చెందిన కాంపల్లి పద్మ తమకు గ్రామ శివారు సర్వేనెంబర్ 243 లో రెండు ఎకరాల ఒక్క గుంట భూమి ఉందని, తన భర్త మరణం అనంతరం ఆ భూమి తన పేరున విరాసిక్ పట్టా మార్పిడి జరిగిందని, ఈ భూమి ఆన్లైన్లో నమోదు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.రామగుండం నగరం లక్ష్మీపురం కు చెందిన మినుగు పృథ్వీరాజ్ మున్సిపల్ అధికారులు అక్రమంగా తాము ఉంటున్న ఇండ్లని కూల్చే వేశారని దీనిపై సమగ్ర విచారణ జరిపి తమ కు న్యాయం చేయాల్సిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్



తెలిపారు.ధర్మారం మండలానికి చెందిన నూనె వెంకట నర్సయ్య తనకు బొమ్మ రెడ్డి గ్రామ శివారులో సర్వేనెంబర్ 168/1 లో 2 ఎకరాల 30 గుంటల భూమి ఉందని , తన భూముల కనిలను కొందరు తొలగించి తన భూమికి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థినుల ప్రతిభను గుర్తించి నగదు బహుమతి ఇవ్వడం సంతోషం

◆ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయి

◆బాలికలు చదువుతో అన్ని రంగాల్లో ముందుకు సాగాలి

**కామారెడ్డి ప్రతినిధి జూలై 13 (జనంసాక్షి)**

కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డిదోమకొండ మండల కేంద్రంలోని ఖఊఊఖీఏ జిఖఊఖ బాలికల పాఠశాలలో గత సంవత్సరం ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శ్రీరామ్ చిట్స్ వారు నిర్వహించిన నగదు బహుమతుల ప్రదానోత్సవం, సన్మాన కార్యక్రమంలో గౌరవ కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి గారు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామ్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు విద్యార్థినుల ప్రతిభను గుర్తించి నగదు బహుమతి ఇవ్వడం సంతోషం అని, ప్రస్తుతం కామారెడ్డి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయనీ, వాటిని సరిగ్గా వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలని, ముఖ్యంగా బాలికలు చదువుతో అన్ని రంగాల్లో ముందుకు సాగాలనీ అన్నారు.

# భోజనశాల ఏర్పాటుకు భూమి పూజ

**ఆర్మూర్,జూలై 13 (జనంసాక్షి):**



ఆర్మూర్ పట్టణ పరిధిలోని సిద్దుల గుట్టపై రూ.50 లక్షలతో నిర్మిస్తున్నభోజన శాలకు ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్ చేతుల మీదుగా సోమవారం భూమి పూజ చేశారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా భక్తులకు మరింత సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఇట్టి నిధులకు సహకరించిన కాంగ్రెస్ నేతలకు ధన్యవాదాలు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సుమన్,కొడిగల మల్లయ్య, జిమ్మరవి.రామగౌడ్, శ్రీనివాస్,సంధ్య రవి కుమార్.తదితరులు పాల్గొన్నారు.

# కాటిపల్లి వెంకట రమణారెడ్డి జనసేవతో ప్రభుత్వ పాఠశాలలకు డ్యూయల్ డెస్క్ బెంచీలు

**కామారెడ్డి, ప్రతినిధిజూలై 13: (జనంసాక్షి)**

గౌరవ కామారెడ్డి శాసనసభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణారెడ్డి గారి తల్లిదండ్రుల స్మారకార్థం ఏర్పాటు చేసిన ఐఖ రాజారెడ్డి జనసేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలకు రెండో విడత డ్యూయల్ డెస్క్ బెంచీల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎంపీపీఎస్ కాకతీయ నగర్, ఎంపీపీఎస్ సరంపల్లి, డ్రైవర్స్ కాలనీ ఎంపీపీఎస్ ఉర్దూ మీడియం, ఎంపీపీఎస్ రాజీవ్ నగర్ పాఠశాలలకు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా డ్యూయల్ డెస్క్ బెంచీలను అందజేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో ట్రస్ట్ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు సౌకర్యవంతంగా కూర్చొని చదువుకునేందుకు ఈ డెస్క్ బెంచీలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ట్రస్ట్ సేవలను అభినందిస్తూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని తెలిపారు.





## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన సర్పంచ్ రెడ్డి కిరణ్ కుమార్

**పిట్లం జూలై 13 (జనం సాక్షి)**

పిట్లం మండల పరిధిలోని చిన్న కొడపుగల్ గ్రామంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ చెక్కులను బాధ్యులకు అందజేసినట్లు సర్పంచ్ రెడ్డి కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన గంత సునీత, గడ్డమీది రామవ్వ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో వేల రూపాయలు ఖర్చుపెట్టి ఆర్థికంగా నష్టపోయారని అన్నారు. వాళ్ళ నష్టపోకుండా ఉండేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేసుకున్నారని అతనికి సోమవారం రోజున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చాక పేదల అభివృద్ధి చెందేందుకు అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి గడపగడపకు చేరే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాయినాథ్, సీనియర్ నాయకులు గంగారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద కొడప్గల్ లో 65 శాతం పూర్తి

### ఓటు హక్కును కాపాడుకోవాలి: తహశీల్దార్

పెద్ద కొడప్గల్ జూలై 13 (జనంసాక్షి):

ప్రతీ ఓటరు తమ ఓటు హక్కును కాపాడుకోవాలని పెద్ద కొడప్గల్ తహశీల్దార్ రాజశేఖర్ సోమవారం సూచించారు. మండలంలో సుమారు 17 వేల ఓట్లు ఉన్నాయని, నిన్నటి వరకు సుమారు 65 శాతం ఎన్యూమరేషన్ పత్రాలను ఓటర్ల నుంచి స్వీకరించడం జరిగిందని తెలిపారు. మిగిలిన ఓటర్లు కూడా ఎన్యూమరేషన్ పత్రాలను నింపి బూత్ స్థాయి అధికారులకు ఇవ్వాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫామ్ నింపరాని వారు ఆధార్ కార్డు, ఓటరు కార్డులతో తమ సిబ్బంది వద్దకు వస్తే నింపిస్తారని తెలిపారు. ఓటు హక్కును కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.






తిప్పాపూర్ లో రెండో విడతలో

## 13 ఇందిరమ్మ గృహాలు మంజూరు

### ముగ్గురు లబ్ధిదారుల గృహ నిర్మాణానికి భూమిపూజ

**భిక్కనూరు జూలై 13 (జనంసాక్షి):**

భిక్కనూరు మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ గుడిసెల స్థానంలో ఇందిరమ్మ గృహ నిర్మాణంలో రెండో విడతలో భాగంగా నూతన గృహనిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది,తిప్పాపూర్ గ్రామానికి మొత్తం13 గృహాలు మంజూరు కాగా,ఈపథకంలో భాగంగా సోమవారం రోజున లబ్ధిదారుల నూతన గృహాలకు మూడు కుటుంబాల లబ్ధిదారులకు గృహనిర్మాణానికి గ్రామ సర్పంచ్ కుంట మల్లారెడ్డి చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి అత్యంత వైభవంగా భూమి పూజ చేశారు,ఈకార్యక్రమంలోమాజీ మండల ప్రెసిడెంట్ తిరుపరి భీమ్ రెడ్డి,మాజీ సర్పంచ్ పైడి సాయిరెడ్డి,ఉపసర్పంచ్ జీవన్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధర్మయ్య,మహేష్,వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొని ఇందిరమ్మ లబ్ధిదారులకు నూతన గృహాలు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు పొందాలి

### చీమనపల్లి, గడ్కోల్ రైతు వేదికల్లో రైతులకు అవగాహన సదస్సు

**సిరికొండ, జూలై 13 (జనం సాక్షి):**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని చీమనపల్లి, గడ్కోల్ గ్రామ రైతు వేదికల్లో ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ తోటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయిల్ పామ్ సాగుకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన పొందారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే పంట అని తెలిపారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు సబ్సిడీలు, నాణ్యమైన మొక్కలు, సాంకేతిక సహాయం, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తోందని వివరించారు. శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించి మంచి ఆదాయం పొందవచ్చని చెప్పారు. మొక్కల నాటకం నుంచి కోత వరకు పాటించాల్సిన మెళకువలు, నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగం, పురుగు మరియు తెగుళ్ల నివారణ వంటి అంశాలపై రైతులకు సమగ్రంగా వివరించారు.అలాగే ఆయిల్ పామ్ సాగుపై రైతులు అడిగిన సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చి, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండలంలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు రైతులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరస్వామి, అసిస్టెంట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (ఏఓ) కృష్ణ, హార్టికల్చర్ ఆఫీసర్ రోహిత్, మండల వ్యవసాయ అధికారి (ఓఏ) నర్సయ్య, తహసీల్దార్ (ఓకీఓ) రవీంద్రరావు, మండల అభివృద్ధి అధికారి (ఓఖఅ), చీమనపల్లి, గడ్కోల్ గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో రైతులు ఆయిల్ పామ్ సాగుపై ఆసక్తి వ్యక్తం చేయగా, అధికారులు వారికి అవసరమైన సాంకేతిక సూచనలు అందించారు.



## ఫిజియోథెరపీ శిబిరాన్ని సందర్శించిన సర్పంచ్ చంద్రశేఖర్

**పిట్లం జూలై 13 (జనం సాక్షి)**

పిట్లం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన ఫిజియోథెరపీ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించి, వారికి అందిస్తున్న ఫిజియోథెరపీ సేవలను పరిశీలించి వైద్యాధికారి,సిబ్బందితో మాట్లాడి చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల ఆరోగ్య అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సేవలను అభినందిస్తూ ,ప్రతి చిన్నారికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దేవి సింగ్, జుక్కల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇమ్రోజ్, వార్డు సభ్యులు బాలకృష్ణ, ఉపాధ్యాయులు ప్రమోద్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## శ్రీ నాగలింగేశ్వర ఆలయంలో భక్తుల అభిషేకాలు

**ఆర్మూర్,జూలై13(జనంసాక్షి):**

ఆర్మూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గల శ్రీ నాగలింగేశ్వర ఆలయంలో భక్తుల తాకిడితో కిక్కిరిసింది.సోమవారం చతుర్దశి,ఆరుద్ర నక్షత్రం కలిసి వచ్చిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని తెల్లవారుజామున 5 గంటల నుండి వేలాది మంది భక్తులు పరమశివునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.మాస శివరాత్రి,ఆరుద్ర నక్షత్రం, సోమవారం మూడు విశేషాలు ఒకేరోజు రావడం అత్యంత అరుదైన పరమ పవిత్రమైన పుణ్యకాలంగా తెలియడంతో భక్తులు క్యూ కట్టారు.సుమారు 4వేల మంది వరకు భక్తులు కుటుంబ సమేతంగా పరమ శివుని దర్శించుకుని అభిషేకాలు చేసి ప్రత్యేకమైన పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రతినిధులు లోకం సత్య శ్రీనివాస్, గజవాడ రాజయ్య,జి.వి.రమణ,బండి రాజు,అంబికా బాసరమేష్,పూజారి నారాయణ, అజయ్, కలిగోట గంగాధర్,సడక్ క్రాంతి భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లను చేశారు.

## రీ సర్వేపై అవగాహన సదస్సు

**పెద్ద కొడప్గల్ జూలై 13 (జనంసాక్షి):**

పెద్ద కొడప్గల్ మండలంలోని పోచారం గ్రామంలో సోమవారం భూముల రీసర్వే కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. రీసర్వే వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించినట్లు తహశీల్దార్ రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. శ్రీనివాస్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ తిరుమలేష్, సర్వేయర్ చరణ్, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

○అర్హులైన ప్రతిఒక్కరికి అక్రిడిటేషన్ కార్డులను వెంటనే జారీచేయాలి

○జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయాలి

○టి డబ్ల్యూ జె ఎఫ్ ఆధ్వర్యంలో నిజామాబాద్ కలెక్టరేట్ ఎదుట నిరసన

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 13: జనంసాక్షి**

నిజామాబాద్ జిల్లాతో పాటు మండల జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను కేటాయించాలని, జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను త్వరితగతిన జారీ చేయాలని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టి డబ్ల్యూ జె ఎఫ్) ప్రతినిధులు డిమాండ్ చేశారు. టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జర్నలిస్టులు నిరసన చేపట్టారు. జర్నలిస్టులపై దాడులు అరికట్టాలని రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం జర్నలిస్టులు కృషిచేస్తున్నారని తెలిపారు. ఎండనక, వాననక విధుల్లో ఉంటున్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ ప్రాణాలకు తెగించి పోరాడారు. ఉద్యమం సందర్భంగా, ఆ తరువాత కూడా వందలాది మంది చనిపోయారు. పరిస్థితులు మారుతున్నాయి. ప్రభుత్వాల విధానాలు మారిపోతున్నాయి. కానీ, జర్నలిస్టుల బతుకుల్లో మాత్రం ఎలాంటి అభివృద్ధి కనిపించడం లేదు. ఉన్న రెండు వర్కింగ్ జర్నలిస్టు చట్టాలను యూనియన్ గవర్నమెంట్ కోడ్ల కింద మార్చేసి హక్కులను కాలరాసింది. కార్మిక చట్టాలను తుంగలో తొక్కింది. అటు యూనియన్ ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అభివృద్ధి, సంక్షేమ పథకాలను జర్నలిస్టులకు అందడం లేదు. చివరకు వృత్తి నిర్వహణకు కావాల్సిన అక్రిడిటేషన్ కార్డులు సైతం సకాలంలో ఇవ్వడం లేదు. అనేక ఉద్యమాల ఫలితంగా గత రెండు నెలల నుంచి అక్రిడిటేషన్ కార్డులు జారీచేస్తున్నారు. అర్హులైన వారందరికి ఇవ్వాలనేది తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపారు. అదేవిధంగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను త్వరితగతిన జారీచేయాలి. అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకూ కార్డు ఇవ్వాలి. ఒకే యూనియన్ నుంచి ప్రాతినిథ్యం వహించే వారిని అక్రిడిటేషన్ కమిటీల నుంచి తొలగించాలి. అందరికి సమాన ప్రాతినిథ్యం కల్పించాలి. జర్నరలిస్టులకు న్యాయం జరిగేలా చూడాలి. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నరలిస్టుకూ హెల్త్కేర్డులివ్వాలి. కంట్రిబూషన్ ను ప్రభుత్వమే జర్నలిస్టుల తరపున చెల్లించాలి. సీఎం రేవంత్రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఇండ్లస్థలాలు వెంటనే ఇవ్వాలి. యుద్ధప్రాతిపదికన ప్రక్రియకు శ్రీకారం చుట్టి జిల్లా, మండల కేంద్రాల్లో విలేకరులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి. రైల్వే పాసుల పునరుద్ధరణ కోసం మోడీ సర్కార్పై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి ప్రధాన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ భుజంగరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, జిల్లా కార్యదర్శి రాంచందర్, జిల్లా నాయకులు మధు, అనిత, ప్రవీణ్, అఖిల్, రాజు, కృష్ణ, రాజేందర్, శ్రీకాంత్ గౌడ్, సురేష్, లక్ష్మణ్, ఆనంద్, లక్ష్మణ్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.






## ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎర్రపహాడ్ గ్రామ సర్పంచ్ సొంతగూటికి మల్లవ్వ?బీరయ్య దంపతులు

కామారెడ్డి ప్రతినిధి జులై13 (జనం సాక్షి)

ఎర్రపహాడ్ గ్రామ సర్పంచ్ సోంటికె మల్లవ్వ?బీరయ్య దంపతులు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఎర్రపహాడ్ గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు విశేష కృషి చేశారని తెలిపారు. గ్రామంలోని పాఠశాలల మరమ్మతుల కోసం రూ.17 లక్షల నిధులతో పెయింటింగ్ పనులు చేపట్టడం, గ్రామానికి రూ.20 లక్షల సీసీ రోడ్లను మంజూరు చేయడం, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం, గృహ జ్యోతి వంటి సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి ఐదు దరఖాస్తులు



**పెద్ద కొడప్గల్ జూలై 13 (జనంసాక్షి):**

పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమానికి 5 దరఖాస్తులు వచ్చినట్లు తహశీల్దార్ రాజశేఖర్ తెలిపారు. కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ను అధికారులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజశేఖర్ తో పాటు ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్, విద్యాశాఖ మండల అధికారి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## ఘన వ్యర్థాల నిర్వహణపై పద్మాజీవాడిలో విస్తృత అవగాహన కార్యక్రమం

**చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి అందించాలని గ్రామస్తులకు సూచనలు**

**సదాశివనగర్, జూలై13 ( జనంసాక్షి ):** సదాశివనగర్ మండలం పద్మాజీవాడి గ్రామంలో ఘన వ్యర్థాల నిర్వహణ పై గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను అధిక సంఖ్యలో ఒకేచోట సమీకరించి, ఇంటి వద్దనే చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.ప్రజలు తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకర (హానికర) చెత్త, పారిశుద్ధ్య వ్యర్థాలను విడివిడిగా సేకరించి గ్రామ పంచాయతీ సిబ్బందికి అందజేయాలని సూచించారు. చెత్తను మూలం వద్దనే వేరు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ, గ్రామ పరిశుభ్రత, వ్యాధుల నివారణతో పాటు వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ సులభతరం అవుతుందని వివరించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఘన వ్యర్థాల నిర్వహణలో తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తూ, చెత్తను తప్పనిసరిగా వేరు చేసి పంచాయతీ సిబ్బందికి అందజేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లోకోటి సుబ్బారావు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# గడ్కోల్లో రూ.13 లక్షల వ్యయంతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రారంభం

**రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన 'శ్రీని' ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాచకొండ శ్రీనివాస్ గౌడ**

సిరికొండ, జూలై 13 (జనంసాక్షి):

సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో ఎస్సీ మాదిగ కుల సంఘం ఆధ్వర్యంలో, 'శ్రీని' ఫౌండేషన్ ఆర్థిక సహకారం మరియు సంఘ సభ్యుల విరాళాలతో సుమారు రూ.13 లక్షల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ను ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాచకొండ శ్రీనివాస్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.సుమారు 500?600 మంది జనాభా కలిగిన ఎస్సీ మాదిగ కుల సంఘ ప్రజలు వివాహాలు, శుభకార్యాలు, సామాజిక సమావేశాలు నిర్వహించుకునేందుకు ఈ కమ్యూనిటీ హాల్ను నిర్మించారు. కార్యక్రమానికి విచ్చేసిన రాచకొండ శ్రీనివాస్ గౌడ్ను ఎస్సీ సంఘ పెద్దలు, మహిళలు, వీవీడీసీ సభ్యులు, గ్రామస్థులు ఆయన నూతనంగా నిర్మించిన ఇంటి నుంచి డప్పు వాయిద్యాలు, టపాసుల మధ్య ఘనంగా ఊరేగింపుగా తీసుకువెళ్లి హాల్ వద్దకు ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాచకొండ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజల్లో సామాజిక చైతన్యం పెంపొందించడం, విద్యార్థులు, యువతలో విద్య, క్రీడలపై ఆసక్తిని పెంచడం, గ్రామాల మౌలిక సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం అందించాలనే లక్ష్యంతో 'శ్రీని' ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాను పుట్టి పెరిగిన గ్రామంలో ఎస్సీ సంఘ ప్రజల సమిష్టి సహకారంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో ఫౌండేషన్ భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ప్రజల భాగస్వామ్యం ఉంటే గ్రామాభివృద్ధికి మరిన్ని మంచి పనులు చేపట్టవచ్చని, భవిష్యత్తులో కూడా గ్రామ ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం 'శ్రీని' ఫౌండేషన్ ఆధ్వర్యంలో తొలి కార్యక్రమం కావడం తనకు ప్రత్యేక సంతోషాన్ని కలిగించిందన్నారు. ఒక్కరిద్దరి కృషితో కాకుండా ప్రజల సమిష్టి సహకారంతోనే గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, సంఘ అధ్యక్షుడు ఆర్. దేవగౌడ్, ఫౌండేషన్ డైరెక్టర్ రాచకొండ ప్రియాంక, సభ్యురాలు ఆర్. గంగామణి, గ్రామ సర్పంచ్ లత శంకర్, ఉపసర్పంచ్ సంపత్, మాజీ ఎంపీటీసీ పి. రామకృష్ణ, వీవీడీసీ చైర్మన్ కామారెడ్డి సంతోష్, కాసుల సంతోష్, సంఘ పెద్దలు సుమన్, కట్ట చిన్న సాయన్న, సంద్ర బక్కన్న, గుద్దెటి ఆశన్న, యువకులు, మహిళలు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### పాముకాటుకు గురైన వాల్ ఆపరేటర్ను పరామర్శించిన

# మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

**కామారెడ్డి ప్రతినిధి జులై 13 (జనంసాక్షి)**

కామారెడ్డి మున్సిపాలిటీ వాటర్ సెక్షన్ లో వాల్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న శ్యామల శ్రీనివాస్ పాముకాటుకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని ఆయనను పరామర్శించారు.

ఈ సందర్భంగా శ్యామల శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితిని చైర్ పర్సన్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఇలాంటి ఆందోళన చెందవద్దని, మున్సిపాలిటీ తరఫున అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి. అధికారులకు మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమా రాణి శ్రీనివాస్ ఆదేశం,జిల్లా కేంద్రంలోని 6వ వార్డు పరిధిలో గల పాతరాజంపేట విద్యానికేతన్ ? నర్సన్నపల్లి చౌరస్తా వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్.. సోమవారం సంబంధిత అధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా చౌరస్తాలో ప్రమాదాలకు దారితీస్తున్న పరిస్థితులను చైర్పర్సన్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రమాదాల నివారణకు వెంటనే తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా అవసరమైన చోట్ల హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, రిఫ్లెక్టర్లు, రోడ్డు మార్కింగ్లు ఏర్పాటు చేయాలని, అలాగే ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నిట్టు గంగాధర్, మాజీ సర్పంచ్ రవి, నాయకులు నాగార్జున్, సూరి, సూర్య ప్రకాష్, సంబంధిత అధికారులు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# దేవుడు కరుణించి వర్షాలు కురవాలి

### - బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

**భీంగల్ టౌన్, జులై 13(జనంసాక్షి)**

భీంగల్ పట్టణంలో అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో ఊర పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొని ముక్కోటి దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. భీంగల్ ప్రాంతంలో ఎక్కువ శాతం ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్నారని, ప్రస్తుతం వర్షాలు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. వరుణ దేవుడు కరుణించి సకాలంలో వర్షాలు కురవాలని, పంటలు బాగా పండి ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆ అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.

### జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో పాల్గొన్న

## మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

**కామారెడ్డి, ప్రతినిధి జూలై 13: ( జనంసాక్షి)**



జిల్లా కేంద్రంలోని 38వ వార్డులో మరియు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని చైర్పర్సన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ, పిల్లల్లో నులిపురుగుల నివారణ వారి ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు ఎంతో కీలకమని అన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు అర్హులైన ప్రతి చిన్నారికి ఆల్బెండాజోల్ మాత్రలను తప్పనిసరిగా అందించాలని, తల్లి దండ్రులు కూడా ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని కోరారు. నులిపురుగుల నివారణ ద్వారా పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలను తగ్గించవచ్చని, ఇది వారి శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతను పాటించడం, వ్యక్తిగత పరిశుభ్రతను అలవాటు చేసుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆశిష్ సంఘ్వాన్, కో-ఆప్షన్ మెంబర్ గొనె శ్రీనివాస్ ,కమిషనర్ పర్వతాలు, సీనియర్ నాయకులు చాట్ల రాజేశ్వర్, అమీర్, సూరి, రాజేష్, సోహిల్, శ్రీకాంత్, సూర్య ప్రకాష్, నాగార్జున్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో

# రోడ్డు భద్రత నియమ నిబంధనలపై అవగాహన సదస్సు

**పెద్దపల్లి,జూలై 13(జనంసాక్షి) :**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా సోమవారం ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్ విద్యార్థులకు రోడ్డు భద్రత నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ టూ వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ కచ్చితంగా ధరించాలని, డ్రైవింగ్ లైసెన్సు, వాహన పత్రాలు ఇన్సూరెన్స్ పత్రాలు రోడ్డు టాక్స్ పత్రాలు తప్పనిసరి అని మద్యం సేవించి సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, ట్రిపుల్ రైడ్ చేయకూడదని అతివేగంగా డ్రైవింగ్ చేయకూడదని ముందు వెళ్తున్న వాహనాలను ఓవర్ టేక్ చేయంకూడదని, ఎడమవైపున ప్రయాణం చేయాలని జీబ్రా క్రాసింగ్, స్కూల్ జోన్లలో మరియు ట్రాఫిక్ అధికంగా ఉన్న ప్రాంతాలలో పాదాచారులను గమనిస్తూ ప్రయాణం చేయాలని, అదే విధంగా ట్రాఫిక్ సిగ్నల్స్ జంప్ చేయకూడదని సూచించారు. అమ్మాయిలను ఉద్దేశించి మొబైల్ ఫోన్లలో తెలియని వారితో చాటింగ్ చేయడం ఫొటోస్ సెండ్ చేయడం అలాంటివి చేయకూడదని తెలియని నెంబర్ల నుంచి ఫోన్ కాల్స్ లేదా మెసేజ్ వచ్చినా కూడా షి టీమ్ కి ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జె.రవీందర్ మరియు లెక్చరర్స్ పాల్గొన్నారు.




# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ముందుకు

- ❑ విద్యారంగంపై ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత
- ❑ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు

**పెద్దపల్లి,జూలై 13(జనంసాక్షి) :**

విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.పెద్దపల్లి మండలంలోని హనుమంతుని పేట, మారేడు గొండ , మూలసాల, గుర్రంపల్లి గ్రామాల్లో డిఎంఎఫ్ టి నిధులు రూ.1.18 కోట్ల వ్యయం తో ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం, రిపేర్లు,టాయిలెట్స్, కిచెన్ షెడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలోని పలు గ్రామాల్లో మొత్తం రూ.5.70 కోట్ల నిధులు స్కూళ్లలో మౌలిక సదుపాయాల నిర్మాణానికి మంజూరు పొందినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నారని చెప్పారు. మధ్యాహ్న భోజనంతోపాటు ఉదయం అల్పాహారం అందించడం జరుగుతోందని అన్నారు.నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఎస్ ఎస్ సీ ఫలితాల్లో గత సంవత్సరం రాష్ట్రంలోనే పెద్దపల్లి జిల్లా అగ్రభాగాన నిలవడం అభినందనీయమని చెప్పారు.ఇందులో పెద్దపల్లి జిల్లాలో పెద్దపల్లి మండలం ముందు ఉన్నదని అన్నారు.ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, విద్యాశాఖ అధికారులు అంకితభావంతో విధులు నిర్వహించడం వల్లనే ప్రభుత్వ బడులలో మంచి ఫలితాలు వస్తున్నాయని అభినందించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలకులు పెద్దపల్లి నియోజకవర్గం లోని ప్రభుత్వ స్కూల్స్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని అన్నారు. తమ సొంత ప్రైవేట్ విద్యాసంస్థల అభివృద్ధిని పెంచుకునేందుకు ప్రభుత్వ స్కూల్స్ అభివృద్ధిని అడ్డుకున్నారని చెప్పారు. హనుమంతుని పేట పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 200 మందికి పెరిగిందన్నారు.ప్రభుత్వ స్కూల్స్ పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని చెప్పారు. రానున్న రోజుల్లో స్కూల్స్ లలో టీచర్లు విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమాల్లో..మాజీ జెడ్పిటిసి బండారి రామ్మూర్తి సర్పంచులు.. మేడగొని శ్రీనివాస్ గౌడ్ గుర్రం దేవేంద్ర నాగరాజు, తొగరి సంపత్,సంపత్ రావు,కాంగ్రెస్ నాయకులు కటుకూరి సుధాకర్ రెడ్డి,



మాదిరెడ్డి నరసింహారెడ్డి, ,మండల సత్యనారాయణ రెడ్డి, ఆర్శుటి సంతోష్ ఆడెపు వెంకటేశం,గన్నమనేని తిరుపతిరావు, యనగందుల ప్రదీప్,ముత్యాల నరేష్,సుధాకర్ రెడ్డి, వెంకటేష్,,రాజేశం,జూపాక శ్వేత,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు అధికారులు,పాఠశాల ఉపాధ్యా యులు,పాఠశాల విద్యార్థులు,ప్రజలు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు లాజికల్ రీజనింగ్ ఒలంపియాడ్ లో బంగారు పతకం

## అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి.నరేందర్ రెడ్డి




**కరీంనగర్ మీరు జూలై 13 (జనంసాక్షి) :**
విద్యార్థులకు తరగతి గదిలో నేర్చుకునేటువంటి విషయాలపట్ల విస్తృతమైన అవగాహన ఉండాలని తద్వారా వివిధ పోటీ పరీక్షలలో పాల్గొని ఘన విజయాలను సొంతం చేసుకోగలుగుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థులకు జాతీయ స్థాయిలో నిర్వహించినటువంటి ఒలంపియాడ్ పరీక్షలో బంగారు పతకం సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. విద్యార్థులకు వివిధ విషయాల పట్ల విశ్లేషణ కల్పించాలని వాటి విశిష్టతను తెలియపరచినట్లయితే వారు చాలా శ్రద్ధతో ఏకాగ్రతతో విషయాలను సాధన చేస్తారని, గుర్తుపెట్టుకుంటారని వారు చెప్పారు. విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే విషయాలపట్ల చక్కటి అవగాహన కల్పిస్తూ పోటీ పరీక్షలలో పాల్గొనేలా ప్రోత్సాహం అందించడమే కాకుండా స్ఫూర్తిదాయకమైన విజయాలను సాధించాలని సూచించారు. వార్షిక ప్రణాళికలో భాగంగా ఎన్.సహ్రాష్ , 9వ తరగతి, జాతీయ లాజికల్ రీజనింగ్ ఒలంపియాడ్ లో బంగారు పతకం తో పాటు రూ.1000 నగదు బహుమతిని గెలుచుకున్నారని, జి. సహాంష్ , 8వ తరగతి ప్రశంసా పత్రం గెలుచుకున్నారని హర్షం వ్యక్తం చేస్తూ విజేతలకు పుష్పగుచ్ఛాలను అందజేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించి ఉత్తమమైన స్థానాలలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు టీడబ్ల్యూజేఎఫ్ వినతి

**జగిత్యాల, జూలై 13:(జనం సాక్షి )**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రకాశ్కు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి కరుణాకర్ రావు, జిల్లా కార్యదర్శి తరాల అతిక్ సమక్షంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జగిత్యాల జిల్లా ఇన్‌చార్జి గుడిగె రఘు ఆధ్వర్యంలో ఈ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిగె రఘు మాట్లాడుతూ, రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎన్నో ఏళ్లుగా అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు, ఉచిత ఆర్టీసీ? మెట్రో పాసులు వంటి మౌలిక సంక్షేమ సౌకర్యాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడంతో పాటు, అక్రిడిటేషన్ కమిటీల్లో అన్ని జర్నలిస్టు సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలని, జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలని అగ్నిమాపక అధికారికి టీజీవిపి నాయకుల వినతి

బోధన్, జూలై 13 ( జనంసాక్షి ) :
బోధన్ డివిజన్లోని ప్రైవేటు కళాశాలలో పాఠశాలలను డిగ్రీ కలకాలంలో ఫైర్ సేఫ్టీ నిబంధనలు అమలు చేసి తనిఖీలు నిర్వహించాలని కోరుతూ తెలంగాణ విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షులు మిసాలే నాగేష్ అగ్నిమాపక అధికారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బోధన్ డివిజన్ లోని ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలు అమలు చేసి తనిఖీలు నిర్వహించాలని ఆయన అన్నారు. డివిజన్ లోని అనేక ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల్లో అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు పూర్తిగా అమలులో లేవని ప్రజల్లో ఆందోళన ఉందన్నారు. విద్యార్థుల ప్రాణ భద్రత దృష్ట్యా అన్ని విద్యాసంస్థల్లో సమగ్ర తనిఖీలు నిర్వహించడం అత్యంత అవసరమన్నారు. అందువల్ల అన్ని ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, చెల్లుబాటు అయ్యే ఫైర్ సేఫ్టీ సర్టిఫికేట్ ఉందో లేదో పరిశీలించాలని, ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు, ఫైర్ అలారం వ్యవస్థలు, అత్యవసర భద్రతా ఏర్పాట్లు ఉన్నాయో లేదో తనిఖీ చేయాలన్నారు.నిబంధనలు పాటించని యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల భద్రత కోసం అవసరమైన సూచనలు జారీ చేసి వాటి అమలును నిర్ధారించాలన్నారు. విద్యార్థుల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి నిఖిల్ , పట్టణ కార్యదర్శి వీరేశ్, తదితరులు పాల్గొన్నారు.





## పెండింగ్ లో ఉన్న ఫీజు రీఎంబర్స్మెంట్, స్కాలర్షిప్ లు వెంటనే విడుదల చేయాలి

### పిడిఎస్ఎఫ్ నాయకుల డిమాండ్

**బోధన్, జూలై 13 ( జనంసాక్షి ) :**
పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం బోధన్ ఆర్డీవో కార్యాలయం ఎదుట ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి ఫ్రంట్ ఆధ్వర్యంలో నిరసన తెలిపి ఆర్డీవో విజయ కుమారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్బంగా పిడిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్. బాల్ రాజ్ మాట్లాడుతూ, గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియాంబర్స్ మెంట్, స్కాలర్షిప్ లు దాదాపు 11వేల 500 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. దీని వల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. చాలా మంది పేద విద్యార్థులు పై చదువులకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువును కొనసాగించిన విద్యార్థులు అనేకమంది నేటికి అక్కడ ఉన్న ఫీజులు కట్టలేక సర్టిఫికెట్స్ తీసుకోలేక యాజమాన్యాలతో వారి గోడును చెప్పుకోలేక ఇబ్బందులకు గురై విద్యకు దూరమవుతున్నారన్నారు. ఈ దేశ భవిష్యత్ విద్యారంగంతో మాత్రమే ముడి పడి ఉందని, ఏ దేశం అభివృద్ధి చెందాలన్నా ఆ దేశానికి అనుసంధానం చేయబడినది కేవలం విద్య మాత్రమే అనేది ప్రభుత్వాలు గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఎఫ్ డివిజన్ నాయకులు శేఖర్, సాయిలు పాల్గొన్నారు.

## రుద్రంగి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ రివ్యూ మీటింగ్



**రుద్రంగి జూలై 13 (జనం సాక్షి)**
రుద్రంగి పోలీస్ స్టేషన్‌లో సోమవారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక క్రైమ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతలు, కేసుల పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు. స్టేషన్ పరిధిలో నమోదైన వివిధ కేసులు, ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు సత్వర న్యాయం అందించాలని సీఐ రవీందర్ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో రాత్రి వేళల్లో దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు రాత్రి గస్తీ, పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేయాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా పెంచాలని, ప్రజలతో మమేకమవుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్ అవలంబించాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో రుద్రంగి ఎస్సై మోతి రామ్,చందుర్తి, కొనరావుపేట ఎస్సైలు, పోలీస్ స్టేషన్ల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వానికి మత్స్యకార సంఘం కృతజ్ఞతలు

### ఎన్ఎఫ్‌డీబీ నిధులతో కార్యాలయ ఆధునికీకరణ

**భీంగల్ రూరల్, జులై 13(జనం సాక్షి )**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్ఎఫ్‌డీబీ, జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు పథకం ద్వారా తమ సంఘానికి లబ్ధి చేకూరడంపై మెండోర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం (ఎఫ్‌సీఎస్) సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. నిధులు నేరుగా సంఘం బ్యాంకు ఖాతాలో జమ చేసినందుకు సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సంఘం కార్యాలయ ఫర్నిచర్ కోసం కేంద్రం రూ.90,000 నిధులను మంజూరు చేసింది. ఈ నిధులతో కార్యాలయానికి అవసరమైన ఫర్నిచర్‌తో పాటు, సభ్యుల పూర్తి వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేసేందుకు నూతన కంప్యూటర్ వ్యవస్థను కొనుగోలు చేశారు. ఈ సామగ్రిని సోమవారం భారతీయ జనతా పార్టీ భీంగల్ మండల అధ్యక్షుడు ఆరే రెరవీందర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, బాల్కొండ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డిలకు సంఘం సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం ఆరె రవీందర్ మాట్లాడుతూ,ఎన్ఎఫ్‌డీబీ పథకం ద్వారా మెండోర తో పాటు భీంగల్ మండలంలోని మరో ఏడు మత్స్యకార సహకార సంఘాలకు కలిపి మొత్తం ఎనిమిది సంఘాలకు రూ.90,000 చొప్పున నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు. మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

**ప్రధానాంశాలు:**
చేపల పెంపకం, వ్యాపార విస్తరణ కోసంరూ.10 లక్షల నుంచి రూ.1 కోటి వరకు సబ్సిడీ ఆధారిత రుణాలు అందుబాటులో ఉన్నాయి.
రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో టూ వీలర్లు, త్రీ వీలర్ వాహనాల వంటి రవాణా పథకాలు కూడా అందుతున్నాయి. కేంద్ర పథకాల ప్రయోజనాలను పొందేందుకు అవసరమైన మార్గదర్శకత్వం, సహాయ సహకారాలను అందించేందుకు బీజేపీ మండల శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మెండోర సొసైటీ అధ్యక్షుడు ముప్లి ఎర్రన్న, ఉపాధ్యక్షుడు కల్లెడ రవికుమార్, కార్యదర్శి గజనవేణి మోహన్, డైరెక్టర్లు, సంఘం సభ్యులతో పాటు బీజేపీ జిల్లా నాయకులు నాగార్జున్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షుడు తక్కురి అంజయ్య, బూత్ అధ్యక్షుడు వాల్గోట్ బాబురావు, తక్కురి రాము, పార్వతి శ్రీనివాస్ గౌడ్, నూకల లింబయ్య తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై పోలీసులకు బీఆర్ఎస్ ఫిర్యాదు

కరీంనగర్ టౌన్, జూలై 13, ( జనంసాక్షి) ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్), మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావుపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి రాజకీయ ప్రత్యర్థులపై వ్యక్తిగత దూషణలు, అవమానకరమైన మరియు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు ప్రజల్లో విద్వేషాన్ని రెచ్చగొట్టే అవకాశం ఉండటంతో పాటు, శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)?2023లోని సంబంధిత నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి, చట్టం ముందు అందరూ సమానమే అన్న సూత్రానికి అనుగుణంగా ముఖ్యమంత్రి అయినప్పటికీ ఎలాంటి మినహాయింపు ఇవ్వకుండా నిష్పాక్షికంగా దర్యాప్తు చేపట్టాలని ఫిర్యాదులో కోరారు.ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాల్సిన ముఖ్యమంత్రి రాజకీయ ప్రత్యర్థులపై వ్యక్తిగత విమర్శలకు దిగడం దురదృష్టకరమని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. రాజకీయాల్లో హుందాతనం, బాధ్యతాయుతమైన భాష ఉండాలని వారు సూచించారు.ఫిర్యాదుపై పోలీసులు చట్ట ప్రకారం నిష్పాక్షికంగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.





## రేపాకలో విషాదం.. ట్రాక్టర్‌పై నుంచి పడి యువకుడు మృతి

ఇల్లంతకుంట జూలై 13(జనంసాక్షి ) ఇల్లంతకుంట మండలంలోని రేపాక గ్రామంలో సోమవారం విషాద సంఘటన చోటుచేసుకుంది. పొలం దున్నుతున్న సమయంలో ట్రాక్టర్‌పై నుంచి ప్రమాదవశాత్తు కిందపడిన ఓ యువకుడు బురదలో కూరుక పోయి ఊపిరాడక మృతి చెందాడు. దగ్గరలో ఉన్నా తండ్రి అక్కడ ఉన్నవారు సిపిర్ చేసిన అప్పటికే చంద్రశేఖర్ రెడ్డి (25)మృతి చెందాడు. యువకుడి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుమారుడి మృతిని తట్టుకోలేక తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించడం అక్కడున్న వారిని కంటతడి పెట్టించింది.



## ఆపదలో ఉన్న స్నేహితురాలికి అండగా చిన్ననాటి మిత్రులు

రాజన్న సిరిసిల్ల బ్యూరో, జూలై 13 (జనంసాక్షి); ఆపదలో ఉన్న స్నేహితురాలికి చిన్ననాటి మిత్రులు సహాయం చేసి అండగా నిలిచారు. తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన ఎస్.ఎస్.సి 2001-2002 బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ సహ విద్యార్థిని స్వప్న భర్త రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న నేపథ్యంలో బ్యాచ్ విద్యార్థులు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి రూ. 34,400 ఆర్థిక సహాయాన్ని తమ బ్యాచ్ విద్యార్థురాలైన స్వప్నకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండి జగన్,లింగం ప్రవీణ్,రెడ్డి పరశురాములు,చొప్పదండి వెంకటేశ్వర్లు,బొల్లారం ప్రమోద్,పెద్దూరి శేఖర్,బిగుల్ల సురేష్,బొనుగాని పరశురాములు తదితరులు పాల్గొన్నారు.ఆర్థిక సహాయం అందించిన తన తోటి పూర్వ విద్యార్థులందరికీ స్వప్న కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## స్థానికులకే అంగన్వాడీ టీచర్ పోస్టులు కల్పించాలని వినతి

మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని మండలం కన్నాల గ్రామపంచాయతీ కన్నాల, పందులపల్లి అంగన్వాడి కేంద్రంలోని ఖాళీగా ఉన్నటువంటి టీచర్ల పోస్టులు స్థానికులకే కల్పించాలని శ్రీ వెంకటేశ్వర యూత్ కన్నాల సభ్యులు సోమవారం మంథని ఆర్డీవో సురేష్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. స్థానికులకే అవకాశం కల్పించి ఉద్యోగ నియామక విషయంలో పారదర్శకత పాటించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర యూత్ అధ్యక్షులు కె.శేఖర్ గౌడ్, మాజీ అధ్యక్షులు ఏ. సంతోష్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# బీజేపీ శ్రేణులకు అండగా ఉంటా..

## ఎంపీ వైఖరితోనే రాజీనామా డాక్టర్ రఘు

- ○డాక్టర్ రఘు బాటలోనే చర్లపల్లి మీన సుఖేందర్ గౌడ్
- ○ఎంపీ అరవింద్ బీజేపీలో ఉన్న కాంగ్రెస్ గుణాలు కలిగిన వ్యక్తి

మెట్ పల్లి, జూలై 13( జనం సాక్షి ) మెట్ పల్లి పట్టణ బీజేపీలో అసంతృప్తి జ్వాలలు ముదిరాయి. గత శుక్రవారం పార్టీకి రాజీనామా చేసిన ముఖ్య నేత డాక్టర్ రఘు సోమవారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించగా, ఆయన బాటలోనే 18వ వార్డు కౌన్సిలర్ చర్లపల్లి మీన సుఖేందర్ గౌడ్ కూడా ఈరోజు (సోమవారం) పార్టీకి తమ రాజీనామాను సమర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ, తాను భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేసినప్పటికీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. పార్టీ మారినంత మాత్రాన కార్యకర్తలకు దూరం కాలేదని, బీజేపీ కార్యకర్తలకు ఏ అవసరం వచ్చినా, ఎలాంటి కష్టం వచ్చినా నిర్భయంగా తన వద్దకు రావచ్చని, ఎప్పటిలాగే అందరికీ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

-స్వలాభం కోసమే కార్యకర్తల వాడుక

ఎంపీ ధర్మపురి అరవింద్ వైఖరిపై డాక్టర్ రఘు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ కేవలం తన సొంత స్వలాభం కోసమే పార్టీని, రాత్రింబవళ్లు కష్టపడే కార్యకర్తలను వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. నిస్వార్థంగా పనిచేసే కార్యకర్తల శ్రమను నాయకులు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం సరికాదన్నారు.



-కౌన్సిలర్ మీన సుఖేందర్ గౌడ్ విమర్శలు

రాజీనామా అనంతరం కౌన్సిలర్ చర్లపల్లి మీన సుఖేందర్ గౌడ్ మాట్లాడుతూ ఎంపీ అరవింద్ తీరుపై నిప్పులు చెరిగారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ఎంపీ అరవింద్ మెట్ పల్లి మీదుగానే కోరుట్ల, జగిత్యాల, రాయికల్ ప్రాంతాలకు వెళ్లారు తప్ప, ఒక్కరోజు కూడా మెట్ పల్లి పట్టణంలో ప్రచారానికి రాలేదని మండిపడ్డారు. స్థానిక మున్సిపాలిటీని, ఇక్కడి నాయకులను ఆయన పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఎంపీ అరవింద్ బీజేపీ పార్టీలో ఉన్నప్పటికీ, ఆయనలో పూర్తిగా కాంగ్రెస్ గుణాలే ఉన్నాయని సుఖేందర్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడుతున్న వారిని కాదని, సొంత ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తుండడం వల్లే తాము పార్టీని వీడాల్సి వచ్చిందని నేతలు స్పష్టం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలను మంజూరు చేయాలి : కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

రామగిరి, ( జనంసాక్షి ) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సింగిరెడ్డిపల్లె నూతన గృహములు నిర్మించుకున్న వద్ద నూతన యం.పి.పి.యస్. స్కూల్ బిల్డింగ్ మంజూరు చేసి ప్రస్తుతం ఇదే నివాస ఇండ్ల వద్ద తాత్కాలికముగా ఏదైనా ఒక ఇంటిని కిరాయికి తీసుకొని కిరాయి ఇంటిలోనే విద్యా బోధన గావించుటకు తగు చర్యలు తీసుకోని కోరుతూ బి.ఆర్.యస్. గ్రామశాఖ అధ్యక్షులు (జిల్లారం) ఎలువాక సతీష్ కుమార్ సోమవారం ప్రజావాణిలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కు వినతి పత్రాన్ని అందజేశారు. సింగిరెడ్డిపల్లె ఆమ్లెట్ ఆఫ్ జల్లారం సింగరేణి భూనిర్వాసిత గ్రామము. మా ఇండ్లను, వ్యవసాయ భూములను సింగరేణి సంస్థ బొగ్గు విస్తరణలో కోల్పోయిన కారణముగా మా గ్రామస్తులందరము కలిసి తక్కువ దూరములో నూతన ఇండ్ల నిర్మాణం చేసుకున్నాము.ప్రస్తుతం పాత యం.పి.పి.యస్. పాఠశాల బాగుగా ఉన్నప్పటికి పాఠశాల చుట్టు పిచ్చి చెట్లు పెరిగి పాముల బెడద ఉండడం వలన, చుట్టు నివాస ఇండ్లు లేకపోవడం వలన విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళనలకు గురి కావడం జరుగుచున్నది. పై విషయాలను పరిశీలన చేసి మా సింగిరెడ్డిపల్లె నూతన గృహములు నిర్మించుకున్న వద్ద నూతన యం.పి.పి.యస్. స్కూల్ బిల్డింగ్ మంజూరు చేసి, ప్రస్తుతం ఇదే నివాస ఇండ్ల వద్ద తాత్కాలికముగా ఏదైనా ఒక ఇంటిని కిరాయికి తీసుకొని కిరాయి ఇంటిలోనే విద్యాబోధన గావించుటకు తగు చర్యలు తీసుకోని సతీష్ ఫిర్యాదులో పేర్కొన్నారు.



## మల్లమ్మ,ఎల్లమ్మ గుట్టలను ఎవ్వరికి రిజిస్ట్రేషన్, బదిలీ చేయవద్దు ఎమ్మార్వో కు వినతి పత్రం..

మల్లాపూర్ జూలై13 (జనంసాక్షి) మండలంలోని రాఘవపేట గ్రామంలో సోమవారం రోజు గ్రామపంచాయతీ వద్ద మల్లాపూర్ ఎమ్మార్వో కు మల్లన్న గుట్ట ఎల్లమ్మ గుట్ట గుడ్డేసుగుల గుట్ట చెరువు మీద గుట్ట పరిసరాలలోని భూములను ఎవరికి ఎలాంటి కేటాయింపులు గాని, రిజిస్ట్రేషన్లు గాని చేయకూడదని మల్లాపూర్ ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ తోట శ్రీనివాస్, ఉప సర్పంచ్ మద్దెల నర్సయ్య, మరియు వీడీసీ చైర్మన్ అద్వాలా మల్లేష్, వైస్ చైర్మన్ మైలారపు లక్ష్మి నర్సయ్య మరియు సభ్యులు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.





## ఎస్ఐఆర్ దరఖాస్తుల ప్రక్రియకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూలై 14 (జనంసాక్షి)

ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా సోమవారం వేములవాడ మున్సిపల్ పరిధిలోని 10 వార్డులో గల ఓల్డ్ అర్బన్ కాలనీ వాటర్ ట్యాంక్ వద్ద కౌన్సిలర్ సిరిగిరి సంగీత శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి సర్ నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. వార్డులోని ఓటర్లు ప్రత్యేక కేంద్రం వద్దకు వచ్చి తమ దరఖాస్తు ఫారంలను నింపి బిఎల్వోలకు అందించేలా ఏర్పాట్లు చేశారు. వార్డులోని ఓటర్లు తరలివచ్చి అక్కడికక్కడే దరఖాస్తులు నింపి బీఎల్ఓ లకు అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న తహశీల్దార్ జయంత్ కుమార్ ప్రత్యేక కౌంటర్ వద్దకు వచ్చి దరఖాస్తు ప్రక్రియను పరిశీలించి బిఎల్ఓ తో పాటు ఓటర్లకు సర్ ప్రక్రియకు సంబంధించి పలు సూచనలు చేశారు.ఏమైనా సందేహాలు ఉంటే తమను సంప్రదించాలని కోరారు.సర్ ప్రక్రియ సాఫీగా సాగేలా, దరఖాస్తు ఫారంలు నింపడంలో వార్డ్ లోని ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా,ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసిన కౌన్సిలర్ను తహసీల్దార్ అభినందించారు.ఈ కౌంటర్ల ఏర్పాటుకు ముందు సర్ ఫారంలను ఎలా నింపాలో తెలియక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఇప్పుడు ఈ కౌంటర్ల ఏర్పాటుతో ప్రక్రియ చాలా సులభంగా మారిందని కౌన్సిలర్ చేసిన ఏర్పాట్ల పట్ల వార్డ్ ప్రజలు సైతం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు శ్రీనివాస్,శ్రీధర్, బిఎల్ఓలు మీనాక్షి, హసీనా, మెప్మా ఆర్పీ రఫియా,వార్డ్ ఆఫీసర్ రహీం,వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.



## లచ్చయ్య కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చిన కేటీఆర్

ముస్తాబాద్ జూలై 13( జనం సాక్షి)

ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి సర్పంచ్ మాచెట్టి లచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు ఆ కుటుంబాన్ని పరామర్శించిన సిరిసిల్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతూ లచ్చయ్య గారి అకాల మరణం బాధాకరం వారి కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు, నామాపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన మాజీ ఎంపీటీసీ జూకంటి సులోచన గారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి వారి కుటుంబాన్ని పరామర్శించారు, అవునూరు గ్రామం చెందిన బాల్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు ఆ యొక్క కుటుంబ సభ్యులను పరామర్శించారు కేటీఆర్, ఈ కార్యక్రమంలో తుల ఉమా, జిల్లా పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్య, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు, కల్వకుంట్ల గోపాలరావు, బొంపెల్లి సురేందర్రావు,మాజీ సర్పంచులు తాడేపు ఎల్లం, దేవయ్య, కొమ్మట రాజలింగం, చందన అంజయ్య, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




**ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

రాజన్న సిరిసిల్ల బ్యూరో, జులై 13 (జనంసాక్షి);

రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యాలయంలో ఉద్యోగులు, సిబ్బందికి ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బీపీ పరీక్షలు చేయించుకున్నారు.సెర్ప్, ఎరిక్సన్ టీపీఏ బీమా సంస్థ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో యశోద హాస్పిటల్స్ మలక్ పేట్ హైదరాబాద్,శరత్ మాక్సీ విజన్,కరీంనగర్ వారి సహకారంతో ఉచిత సమగ్ర వైద్య శిబిరం నిర్వహించగా,జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ఉద్యోగులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.జనరల్ ఫిజీషియన్,గుండె, స్త్రీ,నేత్ర వైద్య నిపుణులు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.శిబిరంలో అధికారులు,సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి లక్ష్మీనారాయణ,డీపీఓ జయశీల తదితరులు పాల్గొన్నారు.




## 14న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గోదావరిఖని పర్యటన

**- బిజెపి నాయకురాళ్లు బల్మూరి వనిత, కందుల సంధ్యారాణి..**

గోదావరిఖని, జనంసాక్షి :

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రివర్యులు జి.కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు సింగరేణి భరోసా యాత్రలో భాగంగా తాడిచర్ల బ్లాక్ సింగరేణి సంస్థకు ఎటువంటి వేలం లేకుండా కేటాయించిన నేపథ్యంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఈనెల 14న 11గంటలకు రానున్నట్టు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బలమూరి వనిత, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి తెలిపారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రామగుండం

ఓసీపీ -5గనిని సందర్శించి కార్మికులతో మాట్లాడతారు.అక్కడే విలేకరులతో మాట్లాడతారు.అనంతరం 5 ఇంక్లైన్ చౌరస్తా నుండి గంగానగర్ వరకు బీజేపీ శ్రేణులు 1000 బైక్లతో ర్యాలీ గా మంచిర్యాల జిల్లాకు పయనమవుతారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల మహేష్, కార్పొరేటర్ తోట మమత, ఎస్ సి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసిపేట శివాజీ, బిఎంఎస్ నాయకులు వడ్డేపల్లి కుమారస్వామి, యాదగిరి సత్తయ్య, సుల్వ లక్ష్మి నర్సయ్య, మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, అపర్ణ,మిట్టపల్లి సతీష్, ఆకుల శశి కుమార్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ప్రతినిధి జులై13 (జనం సాక్షి)

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం (ఔజీబితినిజీశ్రీ ఆవలినీతీఎతినిణ ఆజీఎ) సందర్భంగా జిల్లాలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ప్రతి అర్హత కలిగిన చిన్నారికి చేరేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు.సోమవారం కామారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు స్వయంగా అల్బెండాజోల్ మాత్రలు అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు, కిశోరులకు సంవత్సరానికి రెండుసార్లు అల్బెండాజోల్ మాత్ర ఇవ్వడం ద్వారా నులిపురుగుల సమస్యను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. నులిపురుగుల కారణంగా పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, శారీరక ఎదుగుదల మందగించడం, చదువుపై ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. జిల్లాలో అర్హులైన 2,46,177 మంది ప్రతి చిన్నారులకు , ప్రతి విద్యార్థికి నులిపురుగుల నివారణ మాత్ర అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు తప్పనిసరిగా మాత్ర వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని కోరారు. జూలై 20న నిర్వహించే మాప్-అప్ డే సందర్భంగా మొదటి విడతలో మాత్రలు తీసుకోలేకపోయిన పిల్లలకు తప్పనిసరిగా మాత్రలు అందచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. జె.వెంకటి,ప్రోగామ్ అధికారి డాక్టర్.రోహిత్ కుమార్,కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, మున్సిపాలిటీ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి, స్థానిక కౌన్సిలర్ అఖిల, జిల్లా విద్యాశాఖాధికారి మల్లికార్జున్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ చందన ప్రియ, ఎంఈఓ ఎల్లయ్య, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు వై. మాధవి, వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**అనారోగ్య బాధితులకు అండగా సీఎం సహాయనిధి - సర్పంచ్ గండి నారాయణ**

రుద్రంగి జూలై 13 (జనం సాక్షి)

రుద్రంగి మండల కేంద్రంలో సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గండి నారాయణ,స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆరోగ్యం బాగోలేక ప్రైవేట్ ఆస్పత్రిలో డబ్బులు పెట్టుకుని సీఎం సహాయానికి దరఖాస్తు చేసుకున్న 14 మంది లబ్ధిదారులకు 5 లక్షల 42 వేల విలువచేసే చెక్కులను గ్రామపంచాయతీలో ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, పల్లి గంగాధర్, శీలం మీనయ్య, దయ్యాల శ్రీనివాస్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సోయాబీన్ పంటను పరిశీలించిన ఏ వో. యోగిత

కథలాపూర్ జూలై 13( జనంసాక్షి):

కథలాపూర్ మండలంలోని సోమవారం రోజున క్షేత్ర పర్యటనలో భాగంగా భూషణ్ రావు పేట గ్రామంలోని మామిడిపల్లి చంద్రశేఖర్ రెడ్డి సోయాబీన్ క్షేత్రాన్ని మండల వ్యవసాయ అధికారి ఏ. ఓ.కన్నం యోగిత సందర్శించ చడం జరిగింది. ఈ క్షేత్ర పర్యటనలో గమనించిన అంశాలు సోయాబీన్ తోటలో కత్తెర పురుగు ఆశించడం జరిగింది. దీని నివారణకు కోరాజెన్ 60మి.లీ/ఎకరానికి సూచించడం జరిగింది అలాగే వర్షాభావ పరిస్థితులు ఉన్నందున సోయాబీన్ పంటకు నీటి ఎద్దడి లేకుండా చూడాలని రైతుకి సూచించడం జరిగింది ఈ పర్యటనలో మండల వ్యవసాయ అధికారితో పాటు భూషణ్ రావు పేట్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.హరీష్ మరియు రైతు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.







## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మంత్రి అడ్లూరి..

### నూతన వధువరులను ఆశీర్వదించిన మంత్రి..

**ధర్మపురి జగిత్యాల జిల్లా జూలై 12(జనంసాక్షి) :**

ధర్మపురి నియోజకవర్గ అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఆదివారం గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామంలో కంకణాల వసంత – లక్ష్మణ్ దంపతు లకు మంజూరైన ఇందిరమ్మ ఇంటిని రాష్ట్ర సాంఘిక మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. నూతన గృహప్రవేశం చేసిన దంపతులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. గొల్లపల్లి మండలం రంగధాముని పల్లి గ్రామానికి చెందిన పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు మహేందర్ తమ్ముడు మనోహర్ వివాహ విందు వేడుకల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. గొల్లపల్లి మండల కేంద్రంలో చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఆవుల ప్రవీణ్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతుండగా మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆదివారం పరామర్శించారు. ప్రవీణ్ కు మెరుగైన వైద్యం అందించడానికి తన వంతుగా సహకరిస్తానని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



## చిన్న వయసులోనే అరుదైన గౌరవం

### కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బర్ల సూరి..

### జువ్వాడి నేతృత్వంలో బర్ల సూరికి కీలక బాధ్యతలు..

**మెట్‌పల్లి, జూలై 13, (జనంసాక్షి)**

కోరుట్ల నియోజకవర్గం మెట్‌పల్లి మున్సిపాలిటీ 3వ వార్డుకు చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు బర్ల సూరిని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జగిత్యాల జిల్లా జనరల్ సెక్రటరీ (ప్రధాన కార్యదర్శి)గా నియమించింది. పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధత, అహర్నిశలు చేస్తున్న సేవలు, సత్ప్రవర్తనను గుర్తించి సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి నర్సింగరావు నేతృత్వంలో అధిష్ఠానం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే బర్ల సూరి ఇంత చిన్న వయసులోనే జిల్లా స్థాయి పదవిని కైవసం చేసుకోవడం పట్ల నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు ఆయనను కలిసి ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు. తనపై నమ్మకంతో ఇంతటి కీలక బాధ్యతలను అప్పగించినందుకు జువ్వడి నర్సింగరావుకి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వానికి బర్ల సూరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు స్థాయి నుంచి తనను గమనించి జిల్లా స్థాయిలో ఈ గుర్తింపు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కష్టపడతానని, కాంగ్రెస్ పార్టీని నియోజకవర్గంలో తార స్థాయికి చేరవేర్చడమే తన లక్ష్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి, పార్టీ శ్రేణుల సంక్షేమానికి నిరంతరం అందుబాటులో ఉంటానని బర్ల సూరి స్పష్టం చేశారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఫిర్యాదు

**జనంసాక్షి, గంగాధర:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులు, బీఆర్ఎస్‌పై చేసిన వ్యాఖ్యలు ప్రజలను రెచ్చగొట్టేలా, ఆత్మహత్యలకు ప్రేరేపించేలా ఉన్నాయని ఆరోపిస్తూ చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ గంగాధర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి సాగునీరు విడుదల చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. సీఎం వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రైతుల ప్రయోజనాల కోసం చివరి వరకు పోరాడతామని, కాళేశ్వరం నుంచి వెంటనే సాగునీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





## ప్రతిభావంతులైన పోలీస్ క్రీడాకారులకు ప్రోత్సాహం సీపీ అంబర్ కిశోర్ ఝా

**జనంసాక్షి, గోదావరిఖని:**

5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్?2026 క్లస్టర్?ఏ పోటీల్లో కాళేశ్వరం జోన్ 48 పతకాలు సాధించడం గర్వకారణమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. పతక విజేతలను కమిషనరేట్ కార్యాలయంలో అభినందించిన ఆయన, ప్రతిభ కలిగిన పోలీస్ క్రీడాకారులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని తెలిపారు. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావన, మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. క్లస్టర్?ఏ పోటీల్లో కాళేశ్వరం జోన్ నుంచి 51 మంది పాల్గొనగా, 31 మంది 8 బంగారు, 16 వెండి, 24 కాంస్యాలతో కలిపి మొత్తం 48 పతకాలు సాధించారు.

# గీతా కార్మికుల వృత్తి కత్తిమీద సాము లాంటిది

### ❑ఇందిరమ్మ ఇళ్లు మంజూరు తో గ్రామాల్లో పండగ వాతావరణం..

### ❑ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జనం సాక్షి రాయికల్:

రాయికల్ మండల వడ్డే లింగాపూర్ గ్రామంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో వడ్డే లింగాపూర్,చింతలూరు గ్రామాల గీతా కార్మికులకు ,తాట్లవాయి గ్రామంలో తట్లవాయి గ్రామాలకు చెందిన కల్లుగీత కార్మికులకు 100 శాతం సబ్సిడీతో 160 కాటమయ్య రక్షణ కిట్ల ను పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్ష పాతి ప్రభుత్వం గత ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ నూతన కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. గీతా కార్మికుల వృత్తి కత్తిమీద సాము లాంటిది కాటమయ్య కిట్లు గౌడన్న ల పాలిట రక్షణ కవచం కుల వృత్తులు కుల సంఘాల అభివృద్ధి కి నిధులు మంజూరు చేశా. ముఖ్యమంత్ర రేవంత్ రెడ్డి తో కలిసి పనిచేసి నియోజకవర్గ అభివృద్ధి కి మరింత కృషి చేస్తా. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు తో గ్రామాల్లో పండగ వాతావరణం మనిషికి నిత్య అవసరాలు అయిన కుడు గూడు గుడ్డ కాంగ్రెస్ తోనే సాధ్యం. సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ చీరల పంపిణీ తో లబ్ధిదారుల సంక్షేమం కోసం కృషి లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలను అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణాలు చేపట్టాలి. అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం. రాయికల్ ను ధర్మపురి ఎక్సైజ్ సర్కిల్ నుండి జగిత్యాల కు మార్చిన. ఇటీవల జగిత్యాల సర్కిల్ లో 20 మంది గౌడన్న లు గాయాలబారిన పడ్డారు. రూపాయి విలువ తగ్గుతున్నా గీతా కార్మికుల రక్షణ కోసం కాటమయ్య కిట్లు పరికరాలు విదేశాల నుండి ప్రభుత్వం దిగుమతి చేస్తుందని గౌడన్నలు గమనించాలని అన్నారు. కాటమయ్య కిట్లు అందరూ ఉపయోగించుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, సర్పంచ్ లు మానస సాయి కుమార్ గౌడ్,ఆకుల మల్లేశం,బనావత్ రమేష్,జ్యోతి సంతోష్,ఉప సర్పంచ్ లు,బీసీ వెల్ఫేర్ అధికారి జయరాజ్, ఎంపిడిఓ చిరంజీవి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రావు, పాక్స్ చైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి ,మాజీ ఎంపీపీ సంధ్యారాణి,కోల శ్రీనివాస్, డిసిసి జిల్లా కార్యదర్శి యం ఏ ముఖీద్, జిల్లా పార్టీ ఎస్టీ సెల్ సురేందర్ నాయక్ , ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్,సర్పంచ్ లు ప్రసాద్,మహేందర్,గౌడ సంఘం అధ్యక్షులు మహేష్ గౌడ్,సర్పంచులు, నాయకులు, ఎక్సైజ్ అధికారులు మండల గ్రామ నాయకులు గౌడ సంఘంసభ్యులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

◆ జూలై 15న ఇందిరాపార్క్ మహాధర్నాను విజయవంతం చేయాలి

◆ కల్లెపల్లి అశోక్,( సిపిఐఎం) జిల్లా నాయకులు




**పెద్దపల్లి,జూలై 13(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నప్పటికీ, ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని సీపీఐ ఎం జిల్లా నాయకులు కల్లెపల్లి అశోక్ విమర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తోందన్నారు. వెంటనే అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడానికి వార్షిక ఉద్యోగ నియామక క్యాలెండర్ విడుదల చేసి, గ్రూప్--1, గ్రూప్--2, గ్రూప్--3, (డి ఎస్ సి) తదితర నియామక ప్రక్రియలను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 20 వేల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాసం (ఆర్ వై వి) పథకాన్ని అమలు చేసి, అర్హులైన ప్రతి నిరుద్యోగ యువకుడు, యువతికి అందేలా చర్యలు తీసుకోవా లని అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ప్రయోజనాలు అందించాలని కోరారు. జులై 15 తేదీన హైద్రాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద సీపీఐఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మహా ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. నిరుద్యోగ యువత, విద్యార్థులు, ప్రజాసంఘాలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని కల్లెపల్లి అశోక్ పిలుపునిచ్చారు.



## ఎల్‌నినోను అవకాశంగా మలచుకుని

# కూరగాయల సాగు చేపట్టాలి

- వాతావరణ మార్పుల నేపథ్యంలో కూరగాయల సాగుపై రైతులు దృష్టి సారించాలి

- జిల్లా ఉద్యాన అండ్ పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యాం ప్రసాద్

**పెద్దపల్లి,జూలై 13(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాలో కూరగాయల సాగును ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉద్యాన అండ్ పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యాం ప్రసాద్ పెద్దపల్లి మండలం చీకురాయి గ్రామంలో రైతుల పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షపాతం అనిశ్చితంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు తక్కువ కాలంలో దిగుబడి ఇచ్చే, తక్కువ నీటితో సాగు చేయగల కూరగాయల పంటలను ఎక్కువగా సాగు చేయాలని సూచించారు. అలాగే తక్కువ సాంద్రతతో సాగు చేసే శాశ్వత పంట అయిన ఆయిల్‌పామ్ కూడా రైతులకు మంచి ప్రత్యామ్నాయమని తెలిపారు. చీకురాయి గ్రామానికి చెందిన రైతు చెలుకల రాజు 2.5 ఎకరాల్లో బెండ, అలసంద, సొరకాయ, ఆకుకూరలు సాగు చేసి మంచి ఆదాయం పొందుతున్నందుకు అభినందించారు. కూరగాయల సాగు ద్వారా ప్రతి కోతకు రూ. 10,000 నుంచి రూ. 15,000 వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు. టమాట, వంకాయ, బెండ, అలసంద, గోరుచిక్కుడు, అనుములు, బీరకాయ, కాకరకాయ వంటి పంటల్లో 15 నుంచి 20 కోతల వరకు దిగుబడి పొందవచ్చని వివరించారు. రాష్ట్ర ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో కూరగాయల సాగుకు నాణ్యమైన మొక్కలు, మల్చింగ్, శాశ్వత పందిళ్లు, గ్రీన్ షేడ్‌నెట్ తదితర అంశాలపై సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కూరగాయల సాగును విస్తరించి అధిక ఆదాయం పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి మహేష్, ఉద్యాన విస్తరణ అధికారి శ్రీ రాము పాల్గొన్నారు.

# విద్యాసంస్థలు, ఆసుపత్రుల అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలి

## కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి,జూలై 13(జనంసాక్షి) :** జిల్లాలో చేపట్టిన విద్యాసంస్థలు, ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి పనులను నాణ్యతతో నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాలో కొనసాగుతున్న విద్యాసంస్థలు, ఆసుపత్రుల అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులతో లిజిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన ప్రతి అభివృద్ధి పనిని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంతో పాటు నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులకు సూచించారు. మంథని 50 పడకల ఆసుపత్రి, గుంజపాడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రామగుండం నర్సింగ్ కళాశాల, వైద్య కళాశాల హాస్టల్, పెద్దపల్లి 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారులి. ఈ పనులు పూర్తయితే జిల్లాలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయనితెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులు, పీఎం శ్రీ పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులు, అదనపు తరగతి గదుల నిర్మాణాలు, ఇతర మౌలిక వసతుల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో టీజీఎస్‌ఎంఐడీసీ ఈఈ విశ్వప్రసాద్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, ఏఈలతో పాటు సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## అక్రమ కేసులు కొట్టివేత

**సుల్తానాబాద్,జూలై 13(జనంసాక్షి) :** గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యే విజయ రమణారావు తో పాటు తన అనుచరులపై పెట్టిన అక్రమ కేసులు కొట్టి వేసినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న విజయ రమణారావు ఎస్సారెస్పీ నీటి విడుదల కోసం పైపులైన్ ధ్వంసం చేయడమే కాకుండా బస్సు అద్దాలు కూడా తన అనుచరులు,ధ్వంసం చేశారన్న ఆరోపణపై విజయ రమణారావు తోపాటు,జానీ, కిషోర్, అబ్బయ్య గౌడ్,సాయిరి మహేందర్,చిలుక సతీష్ తదితరులపై కేసులు నమోదు చేశారు.

# మాజీ జడ్పీటీసి సభ్యులు చీటి లక్ష్మణరావును పరామర్శించిన కేటీఆర్



**ఎల్లారెడ్డిపేట, జూలై 13, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని హరిదాస్‌నగర్ గ్రామానికి చెందిన ఎల్లారెడ్డిపేట మాజీ జడ్పీటీసి చీటి లక్ష్మణ్‌రావు, చీటి రామారావుల మాతృమూర్తి చీటి రత్నమాలమ్మ ద్వాదశ దినకర్మ సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సిరిసిల్ల శాసన సభ్యులు కేటీరామారావు పాల్గొని మొదట ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ జడ్పీటిసి సభ్యులు చీటి లక్ష్మణ్‌రావు, అతని అన్న చీటి రామారావులను అలింగనం చేసుకొని పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం ద్వాదశదినకర్మ సందర్భంగా ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మాజీ జడ్పి చైర్మన్ తూల ఉమా, మాజీ సభ్యులు జనగామ శరత్‌రావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చీటి ఉమేష్‌రావు, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మ బాలచందర్‌రెడ్డి, బండారి బాల్‌రెడ్డి, కాసు శ్రీనివాస్‌రాజు, చామంతుల అనిల్ కుమార్, చెట్కూరి తిరుపతిగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూడిది రాజేందర్, మాజీ మండల్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్, వంగ గిరిధర్‌రెడ్డి, సర్పంచ్‌లు అందె సుభాష్, బాపురెడ్డి, శరవిందులు పాల్గొన్నారు.

## ఆరు రోజుల పాటు కూనారం రోడ్ గేటు మూసివేత

**పెద్దపల్లి, జూలై 13(జనంసాక్షి)** పెద్దపల్లి రైల్వే యార్డు సమీపంలోని లెవల్ క్రాసింగ్ నెం.39 వద్ద అత్యవసర ట్రాక్ మరమ్మతుల పనుల కారణంగా జూలై 14 ఉదయం 6 గంటల నుంచి జూలై 19 సాయంత్రం 7 గంటల వరకు గేట్‌ను రోడ్డు రాకపోకలకు మూసివేయనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. ఈ సమయంలో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని సూచించారు. మరమ్మతుల వల్ల కలిగే అసౌకర్యానికి రైల్వే శాఖ విచారం వ్యక్తం చేసింది.

## సర్ మ్యాపింగ్ లో ఆదర్శం ఆ,కౌన్సిలర్

### - 14వ వార్డు కౌన్సిలర్ వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్



**సుల్తానాబాద్,జూలై 13 (జనంసాక్షి) :** సర్ ఓటరు నమోదు ప్రక్రియ మ్యాపింగ్ లో మున్సిపల్ పరిధిలోని వార్డులలో కెల్లా 14వ వార్డు కౌన్సిలర్ వేగోలం పద్మ అబ్బయ్య గౌడ్ ముందున్నారు. అన్ని వార్డులలో కెల్లా, 14వ వార్డులో సోమవారం వరకు మొత్తం 734 ఓటర్లు ఉండగా, 524, 66% పూర్తి చేసి ఆదర్శంగా నిలిచారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు,14వ వార్డు కౌన్సిలర్ వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్ పట్టు వదలని విక్రమార్కునిల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఓటర్లను ఆకర్షించారు. మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ తహసిల్దార్ ఎండి బషీరుద్దీన్,మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ప్రోత్సాహంతో ముందుకెళ్లాలని కౌన్సిలర్ వేగోళం అబ్బయ్య గౌడ్ స్పష్టం చేశారు.